


# గర్భస్రావం

శాంతినారాయణ

సాయంకాలం వచ్చింది. పల్లెల నుంచీ వచ్చిన జనం 'ఊర్లో పెండ్లి జరుగుతా వుంటే ఊసినదాన్ని పట్టగూడదు' అన్నట్టు సంకలు తట్టుకుంటున్నారు. తమ నాయకుని తోజే తోజని సంబరపడుతున్నారు. ఏర్పాట్లు చూసి గూడలెగరేసుకుంటున్నారు.

సంసారం గురించి వాళ్ళు ఏవేవో అడుగుతారు. వాటికి తాను సమాధానం చెప్పే స్థితిలో లేదు. వాళ్ళ ముందర తాను నవ్వులపాలు కాలేదు.

తన బతుకులోని కష్టసుఖాలను స్నేహితులకు చెప్పుకోవలసిందే. కానీ ఎందుకో అది తనకిష్టం లేదు. అందుకే బయలుదేరుతున్న వాళ్ళెవర్నీ వుండండని పార్వతి బలవంతం చెయ్యలేదు. అందరినీ ప్రేమగా సాగనంపుతూ దూరమై పోతున్న స్నేహితులవైపుచూస్తూ ఏదో పోగొట్టుకుంటున్నట్లు ఫీలవుతూ చేయి వూపసాగింది. కారు మెల్లగా బస్టాండు వైపువెళ్ళిపోయింది.

చైతన్యం లేని దాని మాదిరి ఎక్కడో చూస్తున్న పార్వతి దగ్గరికి వచ్చి పలకరించింది తల్లి. నీరసంగా కనిపిస్తున్న ఆమె భుజమ్మీద చేయి వేసి వరండాలో వున్న ఉయ్యాల మంచం దగ్గరికి పిలుచుక పోయి కూర్చోబెట్టింది.

చల్లగా గాలి తగులుతూవుంది. సుబ్బమ్మా సుశీలమ్మా వరండాలో ఒక వైపున్న కేన్ కుర్చీలలో కూర్చున్నారు. షామియానాల కింద సుమారు యాభైమంది పనివాళ్ళు సామాన్లు సర్దుతున్నారు. రిక్షా రాముడు తన భార్యా పిల్లలతో కిందపడిన కాగితాలన్నిటినీ పారకతో ఒక పక్కకు వూడుస్తున్నాడు. సుబ్బమ్మ అందరినీ గట్టిగా కేకలువేస్తూ పనులకు పురమాయిస్తున్నది.

హాలులో ఫోన్ మోగింది. సుబ్బమ్మ వెళ్ళి ఫోన్ తీసుకుంది. తాడిపత్రి సభలో ఆపోజిట్ పార్టీవాళ్ళు బాంబులు వేసినారనీ తమ వాళ్ళకు ఇద్దరికి గాయాలు అయినాయనీ అన్న శివారెడ్డికి మరేం ఫర్వాలేదనీ తమ నమ్మిన బంటు వెంకటేశు ఫోన్లో చెప్పినాడు. సుబ్బమ్మకు చెమట్లు పోసినాయి. ఫోన్ కింద పెట్టేసి మౌనంగా వచ్చి కూర్చుంది. ఆమె వాలకం చూసి పార్వతి మంచం మీద నుండి దిగి సుబ్బమ్మ దగ్గరికి పోయి "ఫోను తాడిపత్రి నుంచేనా అత్తమ్మా! ఎవరు చేసినారు! ఏం జరిగిందంట?' అని ఆదుర్దాగా అడిగింది. సుబ్బమ్మ విషయం చెప్పింది. పార్వతి భయపడిపోయింది. ఆమె పరిస్థితిని గమనించి లోపలికి తీసుకొని పొమ్మని వియ్యంకురాలితో చెప్పింది సుబ్బమ్మ.

పార్వతి తలుపు వేసుకొని బెడ్‌మీద గుండ్రంగా వున్న కుషన్ దిండుకు ఆనుకొని ఎదురుగా వున్నగోడ వైపు చూస్తూ వుంది.ఎంకి, నాయుడు బావల తైలవర్ణ చిత్రం మనోహరంగా కనిపిస్తూ వుంది. తెలుగు వాళ్ళకు ఎంతో ప్రియమయిన ఆ జంట తన జీవితాన్ని వెక్కిరిస్తున్నట్లుంది. పార్వతి గట్టిగా నిట్టూర్చి కళ్ళు మూసుకొని ఆలోచిస్తూ వుంది.

తానింతగా బాధపడాల్సిన అవసరముందా? బహుశా వుందేమో? ఒకప్పుడు తనకు సెంటిమెంట్స్ అంటే అసలే పట్టేవి కావు. ఇప్పుడూ దాదాపు అంతే అయినా మనసు మెత్తబడింది. ఇంత తొందరగా తానింత బలహీనురాలవుతుందని అనుకోలేదు. వారాలూ వర్జ్యాలూ ముహూర్తాలూ అటువంటి వాటి మీద నమ్మకం లేకపోయినా, ఆత్మీయత కరువైతే అనురాగాలూ అనుబంధాలూ దూరమయితే భరించలేకపోతుంది. అవసరమయినప్పుడయినా అవి కనిపించాలని కోరుకుంటుంది. దీనికంతటికీ కారణం తనకు నచ్చిన వ్యక్తిని గొప్పగా వూహించుకొని అతిగా ప్రేమించి ఆ వ్యక్తి నుండి అది పొందలేక పోవడమే కావచ్చు. జీవితానికి ఆత్మీయతలూ ప్రేమానురాగాలూ తృప్తినిచ్చినంతగా మరేవీ ఇవ్వలేవని తెలుసుకున్న తర్వాత వాటికి దూరమయినప్పుడు బాధ తప్పదేమో!

ఎందుకిట్ల జరిగింది? ఈ రోజు ఎక్కడికీ పోవద్దని ఉదయం తానెంతగానో శివారెడ్డితో చెప్పింది. ఎంతో మంది బంధువులు, ఆత్మీయులూ, స్నేహితులూ వస్తారనీ వాళ్ళందరినీ దగ్గరుండి పలకరిస్తే బాగుంటుందని వాళ్ళ కంటే రాజకీయ సభ ఏమంత ముఖ్యం కాదనీ పదే పదే చెప్పింది. ఈ ఒక్కరోజూ తన కోసం ఇంట్లోనే వుండమని ప్రాధేయపడింది. వింటేనా! ఊహూ.. వినలేదు. పట్టువదలని విక్రమార్కుని మాదిరి నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయినాడు. వెళ్ళిపోతూ ప్రపంచంలో తానొక్కడే మొనగాడయినట్లు ఎంత అహంకారం?

'ఆపోజిట్ పార్టీ వాళ్ళు కుళ్ళుకొని చచ్చే విధంగా తాను లేకపోయినా సరే ఏ కార్యమయినా తన హోదాకు తగినట్లు ఆర్భాటంగా జరుగుతుందంట. ఈ బర్త్‌డే ఫంక్షన్ నా తృప్తి కోసమే అయినా అది తన హోదాలో ఒక భాగమంట. అధికారం కోసం చేసే పోరాటంలో తనకు బర్త్‌డేలూ శ్రీమంతం పండగలూ ముఖ్యం కాదంట. రాజ

## శవాలనేత

దారం వడుకుతూ
అన్నం తింటున్నట్టు కలగనడం జీవితం
ఆకలితో కటకటలాడుతూ
పేగులన్నీ ఒళ్ళిపోయినా
నీరుపట్టి ఉబ్బిపోయినా
ఉల్లాసంతో గుడ్డల్లల్లడం తపస్సు

ముట్టుకు చిక్కుముంటే
ఎద్దుకు నిదానమే ప్రధానం
చెప్పండ్రా చెప్పండి

చిక్కులు పడిన పోగుల్లోంచి ఏక ధారగా దారాన్ని లాగి
గిజగిజలాడుతున్న పేగుల్నీ నరాల్నీ
బిగదీసి కట్టేసుకో
ఇక చచ్చినా ఆకలెయ్యదు
రోజంతా మగ్గాల్తో
టకటక్‌మని వ్యాయామం చేసుకో
బతికుండగా నీరసించవు

చేప ముసలిదైనా ఈత పడుచుదే
చెప్పండ్రా చెప్పండి

బతుకుల్ని వడికైనా
కుల వృత్తి మగ్గాలు బట్టల్నేయాలి
చివికిన వస్త్రం
పిగలడం మాములే
నువ్వేంటి
బలిసిన గోయంకాలే చచ్చిపోతుంటేను

చెప్తారే
చెప్తారు
ప్రేమతో పెంచిన ప్రతియొక్క మృత్యువు పువ్వు పూసింది.

— ఎన్. క్యూబ్

కీయ బలప్రదర్శనలే ముఖ్యమంట. అమాయకులు కలిసే బర్త్‌డే ఫంక్షన్‌లో కూర్చొని తన ఇమేజీను పెంచే రాజకీయ సభను వొదులుకోలేడంట. తాడిపత్రిలో జరిగే సభకు తాను లక్ష మంది జనాన్ని కలపాలంట. చిన్న చిన్న వాటికంతా తాను దగ్గరుండాలని నేను కోరుకోగూడదంట. వీలయితే చివరి క్షణంలో రావడానికి ప్రయత్నం చేస్తాడంట. ఎంత అహంకారం

పార్వతి మౌనంగా తనలో తానే మాట్లాడుకుంది. ఈమధ్య కాలంలో శివారెడ్డి అనుసరిస్తున్న పద్ధతులూ కృత్రిమమయిన ఆడంబరాలూ డబ్బులు చల్లి చేసే బల ప్రదర్శనలూ అన్నీ జ్ఞప్తికి తెచ్చుకొని గట్టిగా నిట్టూర్చింది.

నిజమే, వేలాది మంది అభిమానులు కూడి జేజేలు పలుకుతుంటే గంగ వెర్రులెత్తినట్లు అహంకారం దర్పం పౌరుషం అన్నీ పెనవేసుకొని మనిషి అదే గొప్పదనుకుంటాడు. అయితే నిజంగా వాళ్ళంతా నిజమయిన అభిమానులా? డబ్బుతో సారాయి నీళ్ళో ఆశ చూపితే ఆలకూడే జనం ఎన్నాళ్ళు వెంట నడుస్తారు? పనికి మాలిన డాంబికాలూ బలప్రదర్శనలూ కక్షలూ కార్పణ్యాలూ తప్ప మమతలూ మంచి తనాలూ వీళ్ళకు ఇష్టముండవా? ఈ రోజు తనతోపాటు ఆయనా వుండి వచ్చిన వాళ్ళందరినీ ప్రేమగా పల్కరించి వుంటే ఎంత బాగుండేది! అది ఆయనకూ గౌరవమేకదా!

...ఇప్పుడేమయింది? వచ్చిన వాళ్ళందరూ రకరకాలుగా అనుకొనకుండా వుంటారా? అంత దూరం నుంచి వచ్చిన స్నేహితురాళ్ళు ఈయన చేసిన నిర్వాకం వల్ల తనను నీచంగా అంచనా వేయకుండా వుంటారా?

ఎన్నోప్రశ్నలు మనసులో మెదులుతూ వుంటే ఆమె గుండె బరువెక్కసాగింది. ఒక వైపు మెరుపు మెరిసినట్లు తాడిపత్రి విషయం గుర్తుకు రాగానే దిగులు పడింది.మనసు కీడు శంకిస్తూ అంతలోనే అటువంటిదేమీ జరిగుండదులే అని అతనను తానే సమాధాన పరచుకుంది. శివారెడ్డి రాజకీయాలనూ పెద్దరికం కోసం జిల్లాలో కొనసాగుతున్న అరాచకాలనూ దౌర్జన్యాలనూ అసహ్యించుకుంది పార్వతి. అవి మనసులో మెదలగానే ఆమె శరీరంలో రక్తం వేడెక్కింది.

క్షణక్షణం భయంతోకూడిన ఆ జీవితానికి అర్థమేమి! ముఠా తగాదాలతో బాంబుల రాజకీయాలతో భద్రత లేని అధికారం హోదా ఎవర్ని ఉద్ధరించడానికి! భార్యా పిల్లలను ప్రేమానురాగాలను గాలికి వొదిలేసి ఎప్పుడూ తుపాకుల నీడలో నడవడం కూడా ఒక ఘనతమేనా? కాకుల్ని కొట్టి గద్దలకు వేసినట్లు డబ్బులు చల్లి జేజేలు పల్కించుకోవడం నాయకత్వ లక్షణమేనా! ఈ నాయకత్వానికా తాను మురిసిపోయింది! తాను కోరుకున్నది వొకటైతే జరిగింది మరొకటి? తన కోరికలు ఈ విధంగా ఎండిపోతాయని తాను తెలుసుకోలేకపోయింది. ఈ పొరపాటు ఎందువల్ల జరిగింది!

ఆమె ఆలోచనల్లో బలమయిన ప్రశ్న మెదిలింది. సమాధానంగా గత జీవితం ఆమె కళ్ళ ముందు కనిపించసాగింది.

పార్వతి ఇష్టపడి అనంతపురం యూనివర్సిటీలో తెలుగు ఎం.ఏ. చేస్తున్న రోజులవి. ఆమె సంపన్న కుటుంబానికి చెందిన అమ్మాయి కావడం వల్ల లక్షల కొద్దీ డొనేషన్లుకట్టి డాక్టర్ కోర్సు వంటి చదువులు చదివే స్తోమత కలిగి వున్నా తెలుగు ఎం.ఏ. చదవడానికి కొంత కారణముంది.

పార్వతి, పోలీస్ ఆఫీసర్ సుబ్బారెడ్డి కూతురు. గుత్తి దగ్గర తొండపాడు గ్రామంలో ఒక భూస్వామి కుటుంబానికి చెందిన సుబ్బారెడ్డి, ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగంలో చేరి అనంతపురం జిల్లాలోనే అడిషనల్ ఎస్పీ వరకూ అనేక హోదాలలో పనిచేసివాడు. సిన్సియర్ ఆఫీసర్‌గా రాజకీయ నాయకులను హడలెత్తించి అతడు గుత్తి ప్రాంతంలో ముఖ్యమైన వ్యక్తిగా ప్రసిద్ధుడయినాడు. అందం, ఆస్తి, అంతస్తూ వున్న అతని పెద్ద కూతుర్ని పెళ్ళిచేసుకొని అతనితో బంధుత్వం కలుపుకోడానికి జిల్లాలోని పెద్ద పెద్ద రెడ్లంతా ప్రయత్నించినారు. కానీ రాజకీయ నాయకుల మీద సదభిప్రాయం లేని సుబ్బారెడ్డి తన కూతుర్ని ఒక హైకోర్టు లాయర్ కిచ్చి పెళ్ళిచేసినాడు. అతని కడగొట్టు కూతురు పార్వతి.

పార్వతి చిన్నతనం నుండీ డాంబికమయిన జీవితానికి అలవాటుపడింది. ఎక్కడికిపోయినా తన వెంట పనిమనుషులో, పోలీసులో వుండాల్సిందే. అయితే పల్లె జీవితంలో పుట్టి కొన్నాళ్ళు గడపడం వల్ల కొన్ని పట్టింపులు ఆమెలో పోలేదు. చిన్న చిన్న సంఘటనలకు చలించిపోవడం తాను అనుకున్నట్లు ఏదయినా జరగకపోతే బాధపడడం ఆమె స్వభావాలుగా మారిపోయినాయి. వయసు పెరిగే కొద్దీ అవి సిల్లీథింగ్స్‌గా తోచినా వాటిని పూర్తిగా దూరం చేసుకోలేకపోయింది.


పార్వతిని పెద్ద డాక్టర్ చెయ్యాలన్న ఆశతో సుబ్బారెడ్డి ఆమెను గుంతకల్ కాలేజీలో సైన్సు గ్రూపులో చేర్పినాడు. ఇష్టం లేకపోయినా పార్వతి సైన్సులోచేరింది కానీ ఆమెకు తెలుగూ చరిత్ర క్లాసులంటే ఇష్టం. తెలుగు పాఠాలలోని ఫ్యూడల్ వర్ణనలంటే మరీ ఇష్టం. దానికి తోడు తెలుగు లెక్చరర్ ప్రకాశరావు మనోహరంగా పాఠాలు చెప్తూ పురాతన వైభవాలను రాజరిక వ్యవస్థలోని అందచందాలను గొప్పగా వివరించేవాడు. ఆ వర్ణనలన్నీ పార్వతి మనస్సు మీద ప్రభావం చూపినాయి. అందువల్ల తండ్రి వద్దంటున్నా బి.ఎ.లో తెలుగు తీసుకొని యూనివర్సిటీ ఫస్ట్ వచ్చింది. అదే మార్గంలో ఎం.ఎ. తెలుగులో చేరింది. యూనివర్సిటీలో చేరిందే కానీ ఆ డాబూ దర్పం తగ్గలేదు. ఎప్పుడూ తన దగ్గర ఇద్దరు, ముగ్గురు స్నేహితులు వుండాల్సిందే. సినిమాకు వెళ్ళినా, హోటలుకు పోయినా ఎవరూ బిల్లు చెల్లించకూడదు. ఆ గౌరవం తనకే దక్కాల.

ఎకనామిక్స్ చదువుతున్న అరుణ, ఇంగ్లీషు ఎం.ఎ. చేస్తున్న భాగ్యరేఖ హాస్టల్లో పార్వతికి రూంమేట్స్ కావడం కాకతాళీయమే అయినా కొన్ని దినాలకు మంచి స్నేహితులయినారు వాళ్ళు. మొదట పార్వతి డాంబికం, అతివాగుడూ చూసి జడుసుకున్న స్నేహితులు క్రమంగా ఆమె మంచితనం వల్ల విడదీయరాని వాళ్ళయ్యారు. అయితే జీవితాన్ని అర్థం చేసుకునే విషయంలో పార్వతి విధానాలు వాళ్ళకు నచ్చేవి కావు. మనిషి మంచిదే అయినా ఆమె ఆలోచనలు భూస్వామ్య భావజాలంవైపే మొగ్గుతూ వుంటాయి. ప్రతి విషయంలోనూ తనకొక ప్రత్యేకమయిన గుర్తింపు వుండాలని కోరుకుంటుంది పార్వతి. తిరస్కార భావాన్ని ఆమె సహించేది కాదు.

పార్వతి ఎం.ఏ. ఫైనల్ చదువుతున్నప్పుడు సంక్రాంతి సెలవుల్లో తన పిన్నమ్మ ఇంట్లో గడపడానికి గుత్తికి వెళ్ళింది. ఆ సందర్భంలో అక్కడొక సంఘటన జరిగింది. ఆ సంఘటన పార్వతి జీవితాన్ని ఒక మలుపు తిప్పింది.

సురేంద్ర, నరేంద్ర అనే ఇద్దరన్నదమ్ములు ఆ ప్రాంతంలో పేరుమోసిన రౌడీలుగా రెండు మూడు సంవత్సరాల నుండి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు. వాళ్ళ పేర్లను పదిమంది కలిసినచోట ప్రస్తావించడానికి కూడా ప్రజలు వెనుకంజ వేస్తున్నారు. వాళ్ళ చూపుల్లో పడిన ఏ ఆంత గత్తె కూడా ఇంతవరకూ సురక్షితంగా ఇల్లు చేరుకోలేదు. వాళ్ళ భయానికి పట్టపగలు కూడా అమ్మాయిలు వొంటరిగా తిరగడానికి జంకుతున్నారు. వాళ్ళను తదుముకున్న ఏ అధికారీ ఇంతవరకూ బతికి బట్టకట్టలేదు. ఆ కథలన్నీ విని విసిగిపోయిన పార్వతి ఇంతకుముందు ఎన్నోసార్లు తండ్రి దగ్గర ప్రస్తావించి పోలీసువాళ్ళ అసమర్థతను ఎత్తి చూపింది. అడిషనల్ ఎస్పీగా సుబ్బారెడ్డి ఆ విషయంలో తన చేతగానితనాన్ని ఒప్పుకొని బాధపడినాడు. ఆ రౌడీల వెనక ఏ రాజకీయ నాయకుల హస్తాలున్నాయో ఆవేశంగా తెలిపి వేదన చెందినాడు. రౌడీలను తమ పెంపుడు కొడుకుల మాదిరి పోషిస్తున్న రాజకీయ నాయకులను దుమ్మెత్తి పోసినాడు. ఆ రౌడీలను గురించి ఎంత తక్కువగా ఆలోచిస్తే అంత మంచిదని పార్వతికి సలహా ఇచ్చినాడు.

ఆ మధ్య మహేంద్రనాథ్ బెనర్జీ స్పెషల్ డియస్పీగా రౌడీలను ఎదుర్కోడానికి గుత్తికి వచ్చి చేరి తన నిఘా కార్యక్రమా



లను ప్రారంభించినాడు. అతికష్టం మీద ఆరా తీసి ధైర్యంగా ఆ రౌడీల ముఠాలోని ఒక ముఖ్యమైన వ్యక్తిని అరెస్టు చేసి చితకబాది ఇంటరాగేట్ చెయ్యడానికి పూనుకున్నాడు. ఆ రాత్రే బెనర్జీ చెల్లెలు మమతను రౌడీలు కిడ్నాప్ చేసినారు. ఆ వార్త పోలీసు శాఖలో సంచలనం కలిగించింది. అధికారుల నహో ధైర్యాలను సన్నగిల్లజేసింది. రెండువందలమంది సాయుధ పోలీసులు గుత్తిని చుట్టుముట్టి మమత కోసం గాలించినా ప్రయోజనం లేకపోయింది. అది పోలీస్ శాఖకు ఒక సవాలుగా మారింది.

ఎనిమిదోరోజు శివారెడ్డి రంగంలోకి దిగినాడు. రాడికల్‌గా మూడేండ్లు రహస్య జీవితాన్ని గడిపి ఈ మధ్యనే శివారెడ్డి వెలుగులోకి వచ్చినాడు. నాలుగేండ్ల క్రితం యూనివర్శిటీ విద్యార్థి నాయకునిగా అతడు అక్రమాలకు మారుపేరైన ఒక ప్రొఫెసర్ని ఆఫీసు నుండి బయటికి ఈడ్చుకొని వచ్చి దారుణంగా కొట్టి పరారయినట్టు పార్వతి వినింది. ఆ శివారెడ్డే ఇప్పుడు రహస్య జీవితం నుండి బయటికి వచ్చినా రాడికల్స్‌తో సంబంధాలు పెట్టుకొని తన ప్రాంతంలో జరుగుతున్న దౌర్జన్యాలను తెలివిగాఎదుర్కొంటూఈ మధ్యనే వార్తల్లోకి ఎక్కినాడు. తాను చేసే ప్రతి పనితో సెన్సేషన్ కలిగిస్తూ రాజకీయ లబ్ధి కోసం ఒక వ్యూహం పన్నుకుంటున్నాడు.

కిడ్నాపుకు గురైన మమతను వారం రోజుల లోపల తాను పోలీసులకు అప్పగించగలననీ, పోలీసులు సహకరిస్తే రౌడీలను కట్టి తీసుకొని రాగలననీ ఛాలెంజ్ చేసినాడు శివారెడ్డి. ఈ వార్త గుత్తి ప్రాంతంలో సంచలనం కలిగించింది. ఈ సంఘటన ద్వారా ఎలాగయినా జిల్లాలో తన ప్రాబల్యం పెంచుకోవాలనుకున్నాడు శివారెడ్డి. పార్వతికిది చాలా ఆసక్తిదాయకంగా కనిపించింది.

పత్రికా ప్రకటనయితే చేసినాడు కానీ శివారెడ్డి ఆరు రోజుల నుండి ఎక్కడా కనిపించలేదు. వారంలో ఇంక ఒక్కరోజు మాత్రమే వుంది. జనంలో, పోలీసుల్లో ఉత్కంఠ పెరగసాగింది.

చివరి దినం కూడా వచ్చేసింది ఆ సాయంకాలానికి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు మమతను తీసుకొని వచ్చి వదలిపెడతారనీ పోలీసులు, వాళ్ళ మీద చర్య తీసుకునేందుకు ప్రయత్నిస్తే మమత ప్రాణాలతో వుండదనీ పోలీస్ స్టేషనుకు వర్తమానం వచ్చింది. వర్తమానంతో పాటే వరసగా ఐదు టాపులేని జీపులు శబ్దం చేసుకుంటూ పోలీస్‌స్టేషన్ దగ్గరికి వచ్చి నెమదిరిగి స్టార్టింగ్ పొజిషన్‌లోనే నిలబడినాయి. ఒక్కో జీపులో పదిమంది నల్లటి ముసుగులు వేసుకున్న వ్యక్తులు తుపాకులు ఎక్కుపెట్టి నిలబడినారు. మధ్య జీపులో ఇద్దరు ముసుగు మనుషుల రివాల్వర్ల మధ్య మమత నిల్చుకొని వుంది.

తుపాకులు పట్టుకొని జీపుల్లో వచ్చిన ఆ ముసుగు మనుషులను చూడగానే జనం ఎక్కడి వాళ్ళక్కడ పరుగు తీసినారు. అంతకుముందే పోలీసులు దిక్కులకొగడై హల్టాలు కొడుతున్నారు. స్టేషన్ దగ్గరున్న కొద్దిమందే అధికారుల ఆజ్ఞ మేరకు, వచ్చిన జీపులను చుట్టుముట్టినారు. ముసుగు మనుషుల చేతుల్లో వున్న తుపాకులను చూసి వాళ్ళకు చెమట్లు పోస్తున్నాయి. ధైర్యంగా నిల్చుకోలేక వొణికి పోసాగినారు. ఇంతలో మధ్య జీపులో నుండీ "పోలీసులంతా ఆయుధాలను కిందబెట్టి నిల్చుకుంటే మమతను విడిచిపెట్టి పోతాం. మేం పోయే వరకూ ఎవరైనా కదిలినారా మమత ప్రాణాలతో పాటు వాళ్ళన్న ప్రాణాలు కూడా దక్కవు. జాగ్రత్త" అంటూ మైకు వినిపించింది. పోలీసులు ఆయుధాలు కింద పడేసి బొమ్మల మాదిరి నిలబడినారు. పోలీసు అధికారులు నిర్వీర్యులై చూస్తున్నారు. బెనర్జీ దిక్కుతోచనివాడై పళ్ళు బిగబట్టి ముసుగు మనుషులనూ, మమతనూ, పరిసరాలనూ తీక్షణంగా గమనిస్తున్నాడు.

మధ్య జీపులో వున్న ఇద్దరు ముసుగు వీరులు మమతను తెచ్చి బెనర్జీ దగ్గర వదలి తిరిగి జీపును ఎక్కుతున్నారు. జీపుల్లో నిల్చుకొని తుపాకులు ఎక్కుపెట్టి అక్కడి అందరి కదలికలనూ, ప్రధానమంత్రి పక్క నుండే బాడీగార్డుల మాదిరి నిశితంగా పరిశీలిస్తున్నారు. డ్రైవర్ సీట్లో కూర్చున్న ముసుగు వ్యక్తి అంతకుముందే పక్కకు జరిగి కూర్చుని జీపులో ఎక్కుతున్న వాళ్ళను తటాలున ఒక్క తన్ను తన్ని కింద పడేసి టపటప్ మని స్టెన్‌గన్‌తో కాల్చి జీపు గేర్ మీద చేయివేశాడు. వరసగా జీపులన్నీ శరవేగంతోవెళ్ళిపోయాయి. అంతా క్షణాల్లో సినిమాలో మాదిరి జరిగిపోయింది. రక్తంలో పడి ప్రాణాలు పోయిన ముసుగు మనుషులెవరో, వాళ్ళను చంపి వెళ్ళిపోయిన వాళ్ళెవరో అంతా అగమ్యగోచరంగా వుంది. బెనర్జీ కంట తడిపెట్టి చెల్లెల్ని పరామర్శిస్తున్నాడు. ఇద్దరు ఎస్సైలూ కానిస్టేబుల్సూ కిందపడిన వాళ్ళ ముసుగులు తొలగించి రౌడీలయిన సురేంద్ర, నరేంద్రలని గుర్తించి నిర్ఘాంతపోయినారు. ఆ విస్మయంనుండి పది నిమిషాల వరకూ ఎవరూ తేరుకోలేకపోయినారు.

గుత్తిలో జరిగిన సంఘటన మరుసటి రోజు ఉదయమే పత్రికల మొదటి పేజీల్లో వచ్చింది. "ఇది సాధ్యమయ్యే పనేనా? ఇందులో ఏదో గూడు పుఠాణీ వుంటుంది" అని అనుమానాలు వ్యక్తం చేసినారు. కొంతమంది రౌడీల పీడ విరగడయిందని పండగ చేసుకున్నారు. కొంతమంది మాత్రం శివారెడ్డికి జేజేలు పలికినారు.

రౌడీల ఉదంతం గురించి ప్రజల్లో రకరకాల పూహాగానాలు వినిపించినాయి. బెనర్జీ దూరంగా ట్రాన్స్‌ఫర్ అయిపోయినాడు. పలుకుబడి వున్న రాజకీయ నాయకులు కొందరు శివారెడ్డిని అరెస్టు చెయ్యమని పోలీసుల మీద వొత్తిడి తెచ్చారు. తన పనుల్లో తాను నిమగ్నమై వున్న శివారెడ్డిని పోలీసులు అరెస్టు చేసినారు. అది తెలిసి ప్రజలు శివమెత్తినట్లు వీధుల్లోకి వచ్చి ఆందోళన చేసినారు. శివారెడ్డి నేరస్తుడని నిరూపించే సాక్ష్యాధారాలు లేనందువల్ల గుత్తి కోర్టు అతన్ని వదలిపెట్టింది. ప్రజలు అతనికి బ్రహ్మరథం పట్టినారు.

శివారెడ్డి హీరోయిజాన్ని చూసి పార్వతి పరవశించిపోయింది. అతనికి ఇంకా పెళ్ళి కాలేదని తెలిసి తీయటి పూహల్లో తేలిపోయింది. అతన్ని కలిసి అభినందించడానికి వీలుకాక యూనివర్శిటీకి వెళ్ళిపోయింది. ఈలోగా శివారెడ్డిని యూనివర్సిటీ విద్యార్థులు సన్మానించడానికి ఆహ్వానించినారు. అందుకు పార్వతి ఆనందంగా ముందుకొచ్చింది.

యూనివర్సిటీ శివారెడ్డి రాకతో దద్దరిల్లిపోయింది. వేదిక మీద అతని వాగ్ధాటికీ, పాలకపక్ష రాజకీయాలను దుమ్మెత్తిపోసిన అతని ధైర్యానికీ అందరూ ఆశ్చర్యపోయినారు. పార్వతి మేను మరిచిపోయింది. రెడ్డి విద్యార్థుల సంఘం కన్వీనర్‌గా అతనికి నిలువెత్తు పూలమాల వేసి తన చూపులతో అతని కళ్ళల్లో క్షణకాలం మైకం కలిగించింది. ఒకేనొక్క మాటతో తన మనసును తెలిపి అతని మనసును దోచుకుంది.

వేసవి సెలవులొచ్చినాయి. సుబ్బారెడ్డికి ఇష్టం లేకపోయినా పార్వతికీ, శివారెడ్డికీ వైభవంగా గుత్తిలో పెళ్ళి జరిగిపోయింది.

సంవత్సర కాలం గడచిపోయింది. పార్వతి కల చెదిరిపోసాగింది. శివారెడ్డి సరిగా ఇంటిపట్టున వుండడం లేదు. ఒక ఆచ్చటా లేదు, ముచ్చటా లేదు. కర్పూరం మాదిరి కరిగిపోయిన సంవత్సర కాలం ఆమెకు తృప్తి నివ్వలేదు. ఎప్పుడూ రాజకీయ సమస్యలతో శివారెడ్డి తన అనుచరుల రక్షణ కోసం ముఠా కక్షలకూ, దౌర్జన్యాలకూ దిగుతున్నారు. హింసా రాజకీయాలతో అతని మనస్సు పాషాణంగా మారసాగింది. పార్వతికి ఆనందానికి బదులు టెన్షన్ మిగులుతూ వుంది.తన అవసరం కోసం ఏది చేసినా శివారెడ్డి దృష్టిలో తప్పుగా కనిపించడం లేదు. నిద్రాహారాల మాదిరి సెక్స్ కూడా ఒక ఆకలి వంటిదే అని అనుకోసాగినాడు. ఎక్కడున్నా సరే, అవసర

## కుడి ఎడమైతే...




ప్రెసిడెంట్ మెకెన్లీ చనిపోయిన తరువాత అమెరికా ప్రెసిడెంట్‌గా థియోడోర్ రూజ్వెల్ట్ ఎన్నికైనాడు. న్యూయార్క్‌లోని ఒక పత్రికా విలేఖరి ఆ వార్తను ఇలా అందించాడు–

"ఓ శుభముహూర్తాన కాబినెట్ సభ్యులందరి మధ్య మిస్టర్ రూజ్వెల్ట్ అమెరికా ప్రెసిడెంట్‌గా తన బాత్ తీసుకున్నారు"

ఈ వార్తను చూసి నివ్వెరపోయినవారు ఆపైన నవ్వలేకపోయారు. అసలు విషయమేమిటంటే పాపం ఆ విలేఖరి హడావిడిలో ఒక చిన్నదైన పెద్ద పొరపాటు చేశాడు. అక్కడ ప్రెసిడెంట్‌గారు 'ఓత్' (ప్రమాణ స్వీకారం) తీసుకున్నారు అని వ్రాయడానికి బదులు 'బాత్' (స్నానం) అని వ్రాసుకున్నాడట. అంటే, ఇంగ్లీషులో 'ఓ' అనే అక్షరానికి బదులు 'బి' అని పొరపాటున వ్రాయడం జరిగింది.

మయినప్పుడు దాన్ని తీర్చుకోసాగినాడు. అందువల్ల ఆతనికి భార్య అవసరంతగ్గుతూ వచ్చింది.

చూస్తూ చూస్తుండగానే మూడేండ్ల కాలం నిస్సారంగా సాగి పోయింది. పార్వతి ఆలోచనల్లో ఎన్నో మార్పులు వచ్చినాయి. జీవితాన్ని అనేక కోణాల్లో అర్థం చేసుకోసాగింది.

ఉదయం లేస్తూనే పార్వతి గుబులు గుబులుగా పేపర్లు తిరగేస్తుంది. వాటిలో ప్రతి దినమూ ఎక్కడో ఒక చోట దారుణ హత్య, ఒక చోట గృహదహనాలు, మరొకచోట చీనీ చెట్లను నరికినట్లు, ఇంకొక చోట అమాయకులు బలైనట్లు వాటి వెనుక శివారెడ్డి ప్రచ్ఛన్న హస్తం వున్నట్టు వార్తలు మామూలయి పోయినాయి. అవన్నీ చదివి పార్వతి బరువుగా నిట్టూర్చేది.

ఒకరోజు 'నాగలక్ష్మి' అనే యువతి మగ్గాల వీధిలో నుండి బోరున ఏడుస్తూ పరుగెత్తుకొని వచ్చింది. దీనంగా నిలచి స్తున్న ఆమెను వరండాలోకి పిల్చింది పార్వతి. జరిగింది తెలుసుకుని బాధపడింది. ఆటువంటి సంఘటనలు ఇంతకు ముందెన్నో ఆమె దృష్టికి వచ్చినాయి. విని బాధపడిందే కానీ ఏనాడూ వాటిలోకి తలదూర్చలేదామె. ఆ దినమెందుకో భరించలేక పోయింది. అత్త వద్దంటున్నా వినకుండా కార్లో కూర్చొని ఇద్దరు గన్‌మెన్లను వెంట బెట్టుకొని నాగలక్ష్మిని కూర్చోపెట్టుకుని మగ్గాల వీధికిపోయి చూసింది పార్వతి.

ఇల్లు ధ్వంసమయింది. మగ్గాల మీదున్న నాలుగు పట్టు చీరలు పోగులు పోగులుగా తెగిపడివున్నాయి. చెక్క బీరువాలు ముక్కలు ముక్కలయినాయి. టీవీ బద్దలై పడి వుంది. ఒక మూల నేతలు తెగిన మనిషి రక్తంలో పడి మూలుగుతున్నాడు. నాగలక్ష్మి అతని మీద పడి గుండెలు బాదుకుంటూ ఏడుస్తూ వుంది. చుట్టుపక్కల ఆడవాళ్ళందరూ కన్నీళ్ళు కారుస్తున్నారు. సన్నివేశం చూసి పార్వతి గుండెనీ రయిపోయింది. ఆ నిర్వాకానికి కారకులెవరని అడిగింది. ఆమె శివారెడ్డి భార్య అని తెలిసి పక్కనున్న గన్‌మెన్లను చూసి కొంతమంది రెచ్చిపోయి 'శివారెడ్డి దౌర్జన్యం నశించాలి' అని నినాదాలు చేశారు.

పార్వతి అనుమానం నిజమయింది. నాగలక్ష్మిభర్త రంగడు; శివారెడ్డి ప్రత్యర్థి వర్గంతో కలసి తిరుగుతున్నాడనీ దానికి ప్రతీకారమే ఈ విధ్వంసమనీ తెలిసి ఆమె చలించి పోయింది. వెంటనే అతన్ని ఆస్పత్రికి తీసుకుని పొమ్మని సలహా ఇచ్చింది. నినాదాలు చేస్తున్న వాళ్ళ వైపు చూసిచే తులెత్తి మొక్కి జరిగిన దానికి బాధపడుతున్నానని చెప్పింది. చెమ్మగిల్లిన కళ్ళతో పదివేల రూపాయిలు నష్టపరిహారం ప్రక టించింది. అదివిని కొంతమంది మరింత మండిపడ్డారు. కొంతమంది గుసగుసలాడినారు. ఆమె ఎక్కువ సేపు అక్క డుంటే పరిస్థితి అదుపు తప్పవచ్చునని పోలీసులు ఆమెను బలవంతంగా కార్లో ఎక్కించినారు. పార్వతి ఇల్లు చేరుకొని అసహనంగా ఉడికి పోయింది.

రెండు రోజులయిన తర్వాత ఇల్లు చేరుకున్న శివారెడ్డి భార్యపైన మండిపడినాడు. ఆమె మగ్గాలవీధిలోకి పోయి తన మనుషులు చేతులు నరికిన రంగని కుటుంబాన్ని పరామర్శించి వచ్చిందని, పదివేల రూపాయిలు నష్టపరిహారం కూడా ఇచ్చిందని రేగిపోయినాడు. అంతే స్థాయిలో పార్వతి ఎదురు తిరిగింది. ఇద్దరికీ తీవ్రంగా వాదం జరిగింది.

'ఇంట్లో భార్యనూ సంసారాన్నీ గాలికి వొదిలేసి వూర్ల మీద పడి అమాయకుల జీవితాలను నాశనం చెయ్యడం కాదు మగతనమంటే రాజకీయమంటే' పార్వతి నిలదీసింది.

'ఏది రాజకీయమో ఏది కాదో నాకు బాగా తెలుసు. భార్య కొంగు పట్టుకుని ఇంట్లో కూర్చోవడం కాదు మగతనమంటే' రెచ్చిపోయినాడు శివారెడ్డి.

సుబ్బమ్మ ఇద్దరి మధ్యా చేరి సర్ది చెప్పింది. కొడుకును మందలించింది.

'మీరెప్పుడూ తుపాకులూ బాంబుల మధ్య పనికి మాలిన రాజకీయాలకోసం తిరుగుతావుంటే ఇంట్లో ఆడవాళ్ళ పడే వేదన ఏమర్థమవుతుంది' అని దండించింది. ఇంట్లో కట్టు కున్నదాని ఆశలు ఏమి తీర్చినావని నిలదీసింది. వంశం నిర్వంశం కాకుండా చూడమని సలహా ఇచ్చింది. కట్టుకున్న దాన్ని ఇంట్లో కట్టేసి బజారుదాండ్లతో కులకడం మగతనం కాదని కోప్పడింది. పగను పెంచుకుని పాముండే ఇంట్లో వున్నట్లు బతకడం రాజకీయం కాదని నీతులు చెప్పింది.

ఆ రోజు మౌనంగా శ్వాస విడుస్తూ రాత్రి వెళ్ళిపోయింది. దాని వెంట ఒకదాని వెంబడి మరొకటి ఎన్నో రాత్రులు కాలగర్భంలో కలసి పోయినాయి. కలసిపోతూ రాయల సీమ ముఠా రాజకీయాలు చిందిస్తున్న నెత్తుటి మరకలను వొళ్ళంతా పూసుకుని వెళ్ళిపోయినాయి.

శివారెడ్డి మనసులో మార్పువచ్చిందన్న తరుణంలో పార్వతి నెల తప్పింది. అది తెలిసి సుబ్బమ్మ సంతోష పడింది. త్వరగా వంశాంకురాన్ని చూసుకోవాలని సంబరపడింది. అల్లుడు కుదుట పడేకాలం వచ్చిందని సుశీలమ్మా సుబ్బారెడ్డీ ఆనం దించినారు. పార్వతిని చూసిన శివారెడ్డి చూపుల్లో గర్వం తొణికిసలాడింది. అది అట్లే వుండిపోవల్లని పార్వతి ఉబలాట పడింది. కొడుకు పుడితే వాన్నిక గొప్ప హీరోను చెయ్యాలని మొన్నటి దాకా అనుకొన్న పార్వతి ఇప్పుడు తన అభిప్రాయాన్ని మార్చుకుంది. ఎవరు పుట్టినా ఇప్పటి తన అభిరుచులకు తగినట్టు పెంచుకోవాలనుకుంది.

* * * * * * *

ఎన్నికలు దగ్గరికొస్తున్నాయి. అధికారంకోసం పార్టీటిక్కెట్ల కోసం ఎగబడుతున్న నాయకులతో జిల్లా రాజకీయ వాతావ రణం వేడెక్కుతూ వుంది. ఏ పార్టీవాళ్ళు ఆ పార్టీ అధికారం లోకి వస్తుందని భరోసాతో వున్నారు. పార్టీలలో అంతర్గత కలహాలూ ముఠాలూ ఎక్కువయినాయి. పార్టీ ఫిరాయిం పులు మొదలయినాయి. ఓట్లన్నీ తమ సొంతమయినట్లూ అధికార పీఠం తన తాతముత్తాతలది అయినట్లూ నాయ కులు భావిస్తున్నారు.

సెప్టెంబర్ నెల వెళ్ళిపోవచ్చింది. జిల్లాలో ఒక మంచి వర్షమయినా పడలేదు. అరాకొరా పదునయితే రైతులు వేరుశెనగ విత్తనాలను ఇంట్లో వుంచుకోలేక భూముల్లో పారబోసి మొలకల వైపూ ఆకాశం వైపూ ఆశగా చూస్తు న్నారు. కళ్ళల్లో ప్రాణాలు నిలుపుకొని బతుకుతున్నారు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి. గుడ్డిలో మెల్ల మేలన్నట్లు జిల్లాలో కొంత భాగానికయినా నీటివసతి కల్పించే తుంగ భద్ర కాలు వలో ఇంతవరకూ నీళ్ళే కిందికి దిగలేదు. రెండు నెలల్లోనే కాలువకు ఎనిమిది సార్లు గండ్లు పడడం పడినచోటే మళ్ళీ పడడం వింతగా వుంది రైతులకు. అంత అన్యాయం జరుగు తున్నా రాజకీయ నాయకులకు చీమకుట్టినట్టు కూడా కాక పోవడం రైతుల గాయాల మీద కారం పొడి వేసినట్లవుతూ వుంది. పైనేమో తుంగభద్ర డ్యాములోనీళ్ళు పొంగిపోతు న్నట్లు వరదలు వస్తున్నట్లు వార్తలు.

పశువులకు మేతలు లేక ఇంట్లో తిండి గింజలు లేక పల్లె లన్నీ దూది పింజల మాదిరి గాలికి కొట్టుకు పోతున్నాయి. ఇవేవీ పట్టించుకోని నాయకులు కడపలో, కర్నూలులో పార్టీ సభలకు పోటీలుపడి జనాన్ని లారీలతో తోలుతూ అధి ష్ఠానవర్గం పొగడ్తలకు ఎగబడుతున్నారు. వీలయితే సభలోనే చెప్పలతో తమ రాజకీయ సంస్కృతిని చాటుకుంటున్నారు. సందులో సమారాధనగా ఇదే అదునుగాని ప్రభుత్వ దత్తపు త్రులయిన అధికారులు ఎవనికి అందింది వాడు సుష్టుగా బొంచేస్తున్నాడు. ఎంతని చెప్పడం, ఏమని చెప్పడం.

శివారెడ్డి ఇంటిదగ్గర మళ్ళీ రద్దీ పెరగసాగింది. గుత్తిలో జరిగిన సంఘటన తరువాత అతడు తిరుగులేని నాయకు డయినాడు. అతడంటే ప్రత్యర్థివర్గాలు హడలిపోతున్నాయి. ఇతర పార్టీల వాళ్ళు కూడా కొన్ని సమస్యలను అతని దగ్గరికి రహస్యంగా వచ్చి పరిష్కరించుకుంటున్నారు.

నెలలు నిండే కొద్దీ పార్వతికి శివారెడ్డి చర్యలు మరింత ఆందోళన కలిగించసాగినాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని నెతచెంద సాగింది. ఇదంతా దృష్టిలో వుంచుకునే తండ్రి తనను శివారెడ్డికిచ్చి పెళ్ళి చెయ్యడానికి అంగీకరించలేదేమో!



తండ్రికి మనస్తాపం కలిగించి అందరినీ కాదని తాను శివారెడ్డిని పెళ్ళి చేసుకుని చివరికి పుట్టింటికి వెళ్ళే అవకాశాన్ని దూరం చేసుకుంది. పాపం తల్లి! తనంటే ఎంతో ఇష్ట పడుతుంది కానీ ఇంటా బయటా అన్నీ మగవాని ఇష్టాలే అయినప్పుడు ఆ తల్లి మాత్రం ఏం చెయ్యగలుగుతుంది? ఇంత జరిగీ తాను ఏమి సాధించినట్లు? ఈ హీరోయిజాలు వెలగబెట్టిందేమిటి? ఎంతమంది తన మాదిరి ఆడవాళ్ళు ఇటువంటి హీరోల ఇళ్ళల్లో ప్రేమానురాగాలకు దూరమై బాధపడుతున్నారో? కట్టుకున్న వాళ్ళకయినా సంతోషం కలిగించలేని వీళ్ళ నాయకత్వాలు ఎవరికోసం? ఎవరికోసం ఈ హింసా రాజకీయాలు? వీళ్ళ దుర్మార్గాలకు తెరపడే కాలంరాదా? జీవితంలో తానెంత పొరపాటు చేసింది? ఇటువంటి పొరపాటు ఇంక పునరావృతం కాకూడదు. తన గర్భంలో వుండేది మగపిల్లవాడని డాక్టర్లు చెప్పినారు. భగవంతుని దయవల్ల క్షేమంగా కానుపయి అన్నీ సక్రమంగా జరిగితే పుట్టబోయే నా 'చిన్నా'కు ఈ దౌర్భాగ్యమైన నాగరికత అలవడకుండా చూసుకోవల్ల. ఎలాగయినా ఈ వాతావరణానికి వాన్ని దూరంగా పెంచుకోవల్ల. తన కొడుక్కి ఈ హీరోయిజాలూ ఈ రాజకీయాలు వద్దు. వాడొక మంచి పౌరునిగా పెరిగితే చాలు.

ఆలోచిస్తూ పార్వతి కొంచెం నడుము నొప్పిగా వుంటే సోఫాలో నుండి పైకి లేచి లోపలికి వెళ్ళి మంచంపైన పండుకుంది.

సాయంకాలం కావొచ్చింది. గుత్తి పట్టణమంతా అల్లకల్లోలంగా వుంది. మధ్యాహ్నం శివారెడ్డి అనుచరుల్ని ప్రత్యర్థి వర్గం నడిబజార్లో నరికి వేశారన్న వార్త దావానలం మాదిరి వ్యాపించింది. వెంటనే శివారెడ్డి మనుషులు బంద్‌కు పిలుపు నిచ్చినారు. పల్లెకుపోయి అప్పుడే టవున్లో అడుగుపెట్టిన శివారెడ్డికి ఈ వార్త తెలిసి రెచ్చిపోయినాడు. నిమిషాలలోనల అతని మనుషులు వేల కొద్దీ ఆలకూడినారు. క్షణాల్లో పట్టణమంతా విధ్వంసకాండ చెలరేగింది. వాహనాలు ఏవి కనిపించినా తగలబెట్టినారు. గృహదహనాలూ విచ్చల విడిగా లూటీలూ జరిగినాయి. అల్లరి మూకలు తప్పవీథులన్నీ నిర్మానుష్యమయినాయి. పట్టణంలో శివారెడ్డి వర్గం ఒక వైపు దౌర్జన్యానికిదిగితే మరోవైపు ప్రత్యర్థివర్గం దిగింది. ప్రజలందరూ ఇళ్ళ తలుపులు వేసుకుని బిక్కుబిక్కు మంటున్నారు.

అది ఊరో అరణ్యమో అర్థం కాలేదు. అభివృద్ధి చెందిన నాగరికతకు అది చిహ్నమో, ఆటవిక దశో తెలియడం లేదు. అక్కడ ప్రభుత్వ యంత్రాంగముందో పోలీసులు తల మీద టోపీలు పెట్టుకున్నారో గుడ్డవేసుకున్నారో తోచడం లేదు. అక్కడ పైశాచిక కరాళ నృత్యం సాగుతూ వుంది. మానవుడు సాధించుకున్న అభివృద్ధి బీటలు వారుతూ వుంది.

పార్వతికి నొప్పులు మొదలయినాయి. బాధతో ఆమె సుళ్ళు తిరిగి పోతూ వుంది. తల్లిదండ్రులను చూడడానికి తహతహపడుతూ వుంది. శివారెడ్డిని పిలిపించమని ప్రాధేయపడుతూ వుంది. ఇంకో నెల రోజులకు గానీ కానుపు కాదనుకున్న సుబ్బమ్మకు దిక్కు తోచలేదు. తాపత్రయ పడుతూ కాళ్ళు కాలిన పిల్లిమాదిరి అక్కడా ఇక్కడా తిరిగింది. కొడుకుకోసం ఫోన్లో చూసింది. ఆయనెక్కడా అందుబాటులో లేదు.

నిమిష నిమిషానికీ పార్వతికి నొప్పులు ఎక్కువయినాయి. ఆసుపత్రికి తీసుకుని పోవడం మంచిదనుకొని సుబ్బమ్మ వాహనం కోసం ప్రయత్నించింది. కార్లూ జీపులూ పది దాకా వున్నా ఒకటీ అందుబాటులో లేవు. ఆటోల కోసం వెంపర్లాడింది. ఏదీ కనిపించలేదు.

డాక్టరుకి ఫోన్‌చేసి సుబ్బమ్మ పరిస్థితి చెప్పి వాహనంతో రమ్మని ప్రాధేయపడింది. పట్టణంలో పరిస్థితి చాలా తీవ్రంగా వుందని ఎలాగయినా హాస్పటల్‌కు తీసుకు రమ్మని డాక్టర్ చెప్పినాడు. సుబ్బమ్మకు దిక్కు తోచలేదు. పార్వతి పరిస్థితిని చూస్తూ సుబ్బమ్మ నాలుక ఎండిపోయింది. రిక్షానయినా పిలుస్తామనుకుంటే ఇంట్లో ఎవరూ మనుషులు లేరు. కాంపౌండు వెనుక వైపున్న కొట్టం దగ్గరికి తానే పరుగెత్తి పోయింది. గొంతువిని తలుపులు వేసుకుని కొట్టంలో వున్న రిక్షా రాముడు ఆత్రంగా బయటికొచ్చి విషయం తెలుసుకున్నాడు. తాను రిక్షా తెస్తే బజార్లో ఎవరైనా 'ఎక్స్'పార్టీ వాళ్ళు చూస్తే కష్టమని భయపడినాడు. సుబ్బమ్మ కళ్ళ నీళ్ళునింపుకుని దీనంగా అడిగింది.రాముని మనసు కరిగిపోయింది. 'ఆకలయితే ఎప్పుడయినా అన్నంబెట్టినసేతులు. పార్వతమ్మ గారిని రచ్చించడం కంటే నాకు ఇంగేం కావల్లమ్మయ్యా' అంటూ వాడు రిక్షాను తెచ్చినాడు. వాన్ని చూసి ఎవరు తన వాళ్ళో ఎవరు పరాయి వాళ్ళు క్షణకాలం సుబ్బమ్మ మనసులో మెదిలింది.

రిక్షా ఎక్కుతున్న పార్వతినీ అప్పటి వాళ్ళపరిస్థితినీ చూసి కంట తడిపెట్టినాడు రాముడు. కాల్లోతప్ప బయటికి అడుగు పెట్టని వాళ్ళిద్దరూ తన రిక్షాలో కూర్చుంటున్నందుకు ఆనందపడుతూ ఆ విధంగా వాళ్ళకు సహాయపడుతున్నందుకు పొంగి పోయినాడు.

రిక్షా ముందుకు కదిలింది. చీకటిపడుతూవుంది. హాస్పిటల్ సమీపిస్తున్నది. తొందర తొందరగా రిక్షా తొక్కుతూ ఆయాసపడుతున్న రాముడు ఎదురుగా అల్లరి గుంపు రావడంచూసి భయపడిపోయినాడు. పార్వతి నొప్పితో మూలుగుతూ వుంది. ఎదురుగా వున్న గుంపు దగ్గరి కొచ్చింది. రిక్షాలో కూర్చున్న వాళ్ళు శివారెడ్డి భార్యా తల్లీ అని గుర్తించిన కొంతమంది రౌడీలు కోపంతో రిక్షావాడ్ని కిందికి లాగి నాలుగు తన్నులు తన్నినారు. వాడు కిందపడి వెంటనే పైకిలేచి పార్వతిని రిక్షాలో నుండి కిందికి లాగడానికి ప్రయత్నిస్తున్న వాళ్ళ కాళ్ళు పట్టుకుని విషయం చెప్పతూ ప్రాధేయపడినాడు. సుబ్బమ్మ చేతులెత్తి నమస్కరించింది.

పార్వతి వికార రహితంగా అంతా గమనిస్తూ రాముని తాపత్రయాన్నీ అత్త ఆవేదనమూ చూస్తూ కన్నీళ్ళు పెట్టి రౌడీల వైపు చూడసాగింది. గుంపులో కొందరు వద్దంటున్నా ఇద్దరు మనుషులు ఆమెను బలంగా కిందికి లాగినారు. ఆ వూపుకు తట్టుకోలేక పార్వతి 'అమ్మా' అంటూ నేల మీద బోర్ల పడింది. ఆమె మీద రిక్షా వాలిపోయింది అంతే. ఆమె గర్భం విచ్ఛిన్నమై పోయింది. ముఠా రాజకీయ దుర్మార్గాలకు చిహ్నంగా నెత్తురు చిమ్ముకుంటూ భూమ్మీదపడింది. రేపటి స్వప్నవృక్షం మొలకెత్తకుండానే నలిగిపోయింది. పార్వతి ఆశాదీపం ఆరిపోయింది. క్రమంగా చుట్టూ చీకటి క్రమ్ముకుంటూవుంది.

*

## నగర ప్రవాహం

రాజమహేంద్రం నేలలో ఏముందో
నీళ్లలో ఏముందో
జ్ఞాపకాలు వెతుక్కొని వెతుక్కొని
కలల్లోకి కూడా చొచ్చుకు వస్తాయి.

నిజంగా అది విచిత్ర నగరమే.
ఇప్పటికీ నన్నయగారు
రాజమండ్రి పురవీధుల్లో దర్శనమిస్తూనే ఉంటారు
ఏ ప్రాచ్య కళాశాలవైపో సైకిల్ మీద వెళ్తుంటారు
లేదా ఏ ఎర్రటి శాలువానో కప్పుకుని
రిక్షాలోనో ఆటో రిక్షాలోనో కూర్చొని ఉంటారు

రాజమండ్రిలో జ్ఞాపకాలకేం తక్కువ లేదు
ఎదగాల్సిన ఏ మొక్కను పలకరించినా
కందుకూరి పేరును స్మరించి పులకరిస్తుంది
ఒక పూరి శ్రీపాదాలు
కథల్లోనూ కావ్యాల్లోనూ ఇంతగా
ఎక్కడ ముద్దలు వేశాయి?
ఏ వీధి కెళ్ళినా చలమో దీక్షితులో
కృష్ణశాస్త్రో కృష్ణమూర్తి శాస్త్రో
ఏదో ఒక కొబ్బరి చెట్టు నీడలో
ముచ్చటించుకుంటున్నట్టే ఉంటుంది

రాజమహేంద్రపురం
రాజవంశాలకూ రాజకీయ నాయకులకే కాదు
వంతెన క్రింద పైసలు వెతుక్కునే
బడుగు వంశాలకూ ప్రతినిధే
గౌతమి
జీవనది మాత్రమేకాదు; జీవకారుణ్యం కూడా
అక్షరభిక్షకోసం వచ్చే జ్ఞానార్థులకు
గ్రంథాలయం కూడా

నిజం.
రాజమహేంద్రం ఒక విచిత్ర నగరం
నవ్యతను ఆదరించటం
అక్కడి సంప్రదాయం
వెనక్కి పోతున్నట్లు కనిపిస్తూ
ముందుకు పోవటమొక చమత్కారం
గోదావరి గోదావరిగానే ఉంటూ
ప్రవహించటం ఒక సంకేతం.

— ఆర్వీయస్. సుందరం